

గురువారం 2-4-2026 పేజీలు : 8


### అభివృద్ధి పేరుతో అనుమతులు లేకుండా

# అక్రమ మట్టి రవాణా

### ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ మట్టి రవాణా



కొండాపూర్ ప్రజా జ్యోతి :

ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ గ్రామంలో అభివృద్ధి పేరుతో తెర్పోల్ గ్రామ సర్వే నెంబర్ 34 ప్రభుత్వ భూమిలో నుండి అనుమతులు లేకుండానే రాజకీయ నేతలు అభివృద్ధి పేరుతో ఉదయం నుంచి సాయంత్రం వరకు జెసిబి ట్రాక్టర్ల సహాయంతో వందల ట్రిప్పులు తరలించారు. ఇందిరమ్మ ఇళ్ల పునాదులకు 10 లేదా 20 ట్రిప్పులు అవసరం.ఉదయం నుంచి సాయంత్రం వరకు మట్టి ఎటు వెళుతుంది. అక్రమ మట్టి రవాణాపై గ్రామ పాలన అధికారి మౌనం. అనుమతుల్లేకుండానే గ్రామంలోకి మట్టి తరలిస్తున్నారని బుధవారం ఉదయం గ్రామ పాలన అధికారికి తెలిసిన పై అధికారులకు(రెవిన్యూ ) సమాచారం ఇవ్వకుండా ఓ రిపోర్టర్ ఫోటోలు తీసి పంపించడంతో అతనితో టైంపాస్ మాటలు మాట్లాడి కాసేపు వాహనాలు నిలిపివేశారు. రాత్రిపూట యధావిధిగా వాహనాలు నడుపుకొమ్మున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పాలన ఆఫీసర్ పై పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. గ్రామ పాలన ఆఫీసర్ వివరణ మట్టి గ్రామాల్లోకి తరలిస్తున్నాం అనేది నాకు ఉదయమే తెలుసు

మిగతా 3లో...

### జనగణన బ్లాకుల రూపకల్పన

# పటిష్టంగా చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్1:

పకడ్బందీగా జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తాహసిల్దార్ కు ఆదేశించారు.బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణన కు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను సిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా ...

మిగతా 7లో...

# ‘మీ సేవ’ ఛార్జీల పెంపు10 ఏళ్ల మీసేవ నిర్వాహకుల కల నెరవేరిన వేళ

- రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న మీసేవ నిర్వాహకులు
- ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 01:

టీజీ : ‘మీ సేవ’ కేంద్రాల ద్వారా అందించే వివిధ ధ్రువపత్రాలు, ఇతర సేవలకు ప్రభుత్వం ఛార్జీలు పెంచిందని . నేటి నుంచే అవి అమల్లోకి వచ్చాయని 10 సంవత్సరాల మీసేవ నిర్వాహకుల కల నెరవేరిన వేళ అని. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి మీసేవ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు...

మిగతా 6లో...

## హెచ్పివి వ్యాక్సిన్ పై అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్పివి వ్యాక్సిన్ పై సోషల్ మీడియా, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించటానికి రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిల్లోమా వైరస్ రకాల నుండి రక్షణ కల్పించే సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన, దీర్ఘకాలిక రక్షణ కోసం ప్రభుత్వం హెచ్పివి వ్యాక్సిన్ ను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ వ్యాక్సిన్ ను బాల బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని మంత్రి సూచించారు. హెచ్పివి వ్యాక్సిన్ ను రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామన్నారు. ఈ వ్యాక్సిన్ ను 9 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలు తప్పనిసరిగా



వేసుకునేలా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.

# స్వచ్ఛమైన నెయ్యిని గుర్తించడానికి కొన్ని టిప్స్ : తినే నెయ్యి ఓరిజినలేనా లేక.. నకిలీనా

**-గుర్తించుడం ఎలా 2 నిమిషాల్లో చెక్**

**- నకిలీ ది గా తేలితే ఉన్నత అధికారులకు తెలియజేయాలి**






**కల్హే ర్. 1.ఏప్రిల్. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా ని అనేక ప్రాంతంలో చూసిన రోజు వినబడుతున్న కొత్త సమస్య నకిలీ కల్తీ వస్తువులతో ప్రజలు పిసుకు చెందుతుంది గుర్తించడానికి చాలా సమయం పడుతుంది అల్లం వెల్లుల్లి పేస్టు తయారీ అసిరకంపై అధికారుల దాడులు అలాగే పాల కల్తీ నూనె కల్పి పప్పు దినుసులు రకరకాల వస్తువులు అన్ని నాసిరకంగా దొరకడానికి కారణం నకిలీ వస్తువులు తయారు చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుపోవడం కారణమా లేక ఏదైనా ఉందో తెలియదు కానీ మన దేశంలో రోజు తుని మంచి నూనె పల్లి నూనె సన్ఫ్లవర్ నూనె అధిక మొత్తంలో వాడుతుంటారు వీటిలో కూడా చాలా మటుకు కల్తీనే ఉంది కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలకు వాడకం దారులకు అవగాహన కలిగించే కొరకే సంక్షిప్త సమాచారం. మన భారతదేశ పలు రాష్ట్రాలలో గ్రామాల్లో అధిక మొత్తంలో వాడే నెయ్యి గురించి క్లుప్తంగా కొంత సమాచారం.బారతీయ వంటకాల్లో నెయ్యికి ప్రత్యేక స్థానం ఉంది. ఇది కేవలం రుచికరమే కాకుండా విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి పోషకాలతో నిండి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటి ఎన్నో ప్రయోజనాలు నెయ్యి వల్ల కలుగుఅయితే, ప్రస్తుతం మార్కెట్లో కల్తీ నెయ్యి విచ్చలవిడిగా లభిస్తోంది. చౌక రకపు నూనెలు, వనస్పతి లేదా జంతువుల కొవ్వును కలిపి నెయ్యిని తయారు చేస్తున్నారు. మరి మీరు కొన్న నెయ్యి స్వచ్ఛమైనదో కాదో తెలుసుకోవడానికి ఈ చిట్కాలను పాటించండి.**నెయ్యి కొనేటప్పుడు వీటిని గమనించండి:**రంగు , ఆకృతి:స్వచ్ఛమైన నెయ్యి సాధారణంగా బంగారు పసుపు రంగులో ఉండి, పూసలు పూసలుగా (గ్రానులేటెడ్ ) కనిపిస్తుంది. వెలుతురులో చూసినప్పుడు అది పారదర్శకంగా ఉండాలి. రంగు మరీ తెల్లగా లేదా మసకగా ఉంటే అందులో ప్రిజర్వేటివ్స్ ఉన్నాయని అర్థం.సువాసన: అసలైన నెయ్యి కమ్మని వాసన కలిగి ఉంటుంది. ఒకవేళ నెయ్యి మాడిపోయినట్లు లేదా వింత వాసన వస్తుంటే అందులో నీరు లేదా ఇతర పదార్థాలు కలిశాయని గుర్తించాలి.లేబుల్ తనిఖీ:నెయ్యి డబ్బా కొనేటప్పుడు దానిపై ఖీూాూ× లైసెన్స్ నంబర్, ప్యాకేజింగ్ తేదీ , ఎక్స్పైరీ డేట్ను తప్పనిసరిగా తనిఖీ చేయాలి.**స్వచ్ఛతను పరీక్షించే సులభమైన పద్ధతులు:**అరచేయి పరీక్ష (పామ్ టెస్ట్ ): కొద్దిగా గడ్డకట్టిన నెయ్యిని అరచేతిలో వేసుకోండి. అది మీ శరీర వేడికి వెంటనే కరగడం ప్రారంభిస్తే అది స్వచ్ఛమైన నెయ్యి. కరగడానికి సమయం పడితే అది కల్తీ నెయ్యిగా భావించాలి.**నీటి పరీక్ష (వాటర్ టెస్ట్ ):**గ్లాసు నీటిలో ఒక చెంచా నెయ్యి వేయండి. నెయ్యి నీటిపై తేలితే అది స్వచ్ఛమైనది. ఒకవేళ నీటిలో మునిగిపోతే అందులో కల్తీ పదార్థాలు ఉన్నాయని అర్థం.చక్కెర , యాసిడ్ పరీక్ష:ఒక పరీక్ష నాళికలో 1 ఎత్రీ కరిగించిన నెయ్యిని తీసుకుని, దానికి కొద్దిగా హైడ్రోక్లోరిక్ యాసిడ్ , అర టీస్పూన్ చక్కెర కలపండి. ఈ మిశ్రమాన్ని 2 నిమిషాల పాటు బాగా షేక్ చేయండి. నెయ్యి రంగు మారకపోతే అది స్వచ్ఛమైనది. ఒకవేళ అది ఎరుపు లేదా గులాబీ రంగులోకి మారితే అందులో వనస్పతి లేదా హైడ్రోజనేటెడ్ ఫ్యాట్స్ ఉన్నాయని అర్థం.కల్తీ నెయ్యి రుచిని మాత్రమే కాకుండా మీ ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. కాబట్టి, నమ్మకమైన బ్రాండ్ల నుండి నెయ్యిని కొనుగోలు చేయడం లేదా పైన పేర్కొన్న పరీక్షల ద్వారా దాని స్వచ్ఛతను నిర్ధారించుకోవడం ఎంతో ముఖ్యం.తాయి.! ఆహార సరఫరా విభాగం మరియు ఆహార భద్రత సమస్యలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి తెలంగాణలో కలెక్టరేట్లలో స్పెషల్ సెల్లు ఏర్పాటు చేశారు. (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) వెబ్సైట్ ద్వారా లేదా వారి హెల్ప్లైన్కు కూడా ఫిర్యాదు చేయవచ్చు.స్థానిక ఫిర్యాదుతెలంగాణలో మీరు స్థానిక కలెక్టరేట్లోని ఫుడ్ సేఫ్టీ స్పెషల్ సెల్కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు. ఇక్కడ వారు ఆహార భద్రత సమస్యలను స్వీకరించి పరిష్కరిస్తారు.జాతీయ స్థాయిఫస్పై (గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ఫిర్యాదు రిజిస్టర్ చేయవచ్చు. నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్(1915)లేదాఎశీఅంబఎవతీష్ట్రవశ్రీజూశ్రీఱఅవ.ష్ట్రశీజ. ఱఅ వెబ్సైట్లో కూడా ఫైల్ చేయవచ్చు.ఆన్లైన్ ఫుడ్ ఆర్డర్ సమస్యలుజొమాటో, స్విగ్గీ వంటి యాప్ల ద్వారా వచ్చిన ఫుడ్ సమస్యలకు ముందు ఆ యాప్ కస్టమర్ కేర్కు ఫిర్యాదు చేయండి; స్పందన లేకపోతే కు వెళ్లండి.

# భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**-మార్కెట్ రేటుకు మూడింతలు నష్టపరిహారం ఇవ్వాలి-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**- మహందాపూర్ రైతుల తరుపున ఆందోళన**



**కొండాపూర్ ప్రజా జ్యోతి :** పరిశ్రమల కోసం భూములు తీసుకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ రేట్ కు మూడింతలు పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ డిమాండ్ చేశారు. ఈరోజు కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులు ఆందోళన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ మాందాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో గల సుమారు భూమి 321 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇచ్చింది పేద కుటుంబాలకు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఆ భూములను కంపెనీలు కంపెనీల పేరుతో ప్రభుత్వము తీసుకోవాలని చూస్తున్నారు కంపెనీలు పెడితే ఉద్యోగాలు వస్తాయి అభివృద్ధి జరుగుతుంది అని ప్రచారం చేస్తూ టిజీఐఐసీ పేరుతో రైతుల నుండి భూములను గుంజుకోవాలని చూస్తే చాలా జాగ్రత్త అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు దగ్గర ఉండడం జాతీయ రహదారులకు దగ్గర ఉండడంతో కోట్ల రూపాయలలో భూమి విలువ పలుకుతుందని అన్నారు. కానీ రైతులకు ఎంతో కొంత ఇచ్చి భూములు గుంజుకోవాలని ప్రభుత్వం చూస్తుందని అన్నారు. రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు తీసుకోవాల్సి రైతుల ఆమోదముతో తీసుకోవాలని బలవంతంగా సర్వేలు అనే పేరుతో వస్తే రైతులు తిరుగుబాటు చేయక తప్పదు అన్నారు రైతులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుంది అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిముల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలో వేలకోట్ల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపార చేతులలో ఉంది అట్లాంటి వారి భూముల తీసుకోవాలి కానీ పేద బడుగు బలహీన వర్గాలకు ఇచ్చినటువంటి భూమిని ప్రభుత్వాలు ఇచ్చి ప్రభుత్వాలే గుంజుకోవడం సిగ్గుచేటు అన్నారు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే బలవంతంగా భూ సేకరణ చేయొద్దని చట్టం చెబుతున్న చట్టాన్ని ప్రక్కన పెట్టి ప్రభుత్వాలు చెప్పినట్టు అధికారం చేస్తా ఉన్నారు ఇది సరైన మార్గం కాదన్నారు ఒకవేళ రైతుల ఆమోదంతో తీసుకుంటే 2013 చట్ట ప్రకారం భూమి కోల్పోతున్న రైతులకు భూమి చూపించాలి ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య,పార్టీ సభ్యుల బాబురావు,రైతులు టి సంజీవులు హెచ్ శాంతమ్మ వీరమణి అపర్ణ శివరాము లు ఆశయ్య అంజమ్మ ప్రేమలమ్మ సందీప్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు..

# రక్తదానం ప్రాణదానం

**-- మీ ఒక్క నిర్ణయం మరొకరి జీవితాన్ని కాపాడుతుంది**

**-- రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి**

**-- రక్తదానం వల్ల అనేక ప్రయోజనాలు**

**-- డాక్టర్ డిగ్గే బాబు**





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 1:**ఒక రోజు ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితి. ఒక ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ప్రాణాపాయంలో ఉన్నాడు. డాక్టర్లు తక్షణం రక్తం అవసరం. అతని కుటుంబ సభ్యులు భయంతో, ఆందోళనతో ఉన్నారు. అప్పుడు ఒక సాధారణ వ్యక్తి ముందుకు వచ్చాడు. అతనికి ఆ రోగితో ఎలాంటి సంబంధం లేదు, పరిచయం కూడా లేదు. కానీ అతని మనసులో ఒక గొప్ప భావన ఉంది నా రక్తం ఎవరో ఒకరి ప్రాణాన్ని కాపాడగలదు.అతను రక్తదానం చేశాడు. కొన్ని గంటల తర్వాత ఆ వ్యక్తి కళ్లను తెరిచాడు. ఆ కుటుంబంలో మళ్లీ ఆనందం వెల్లివిరిసింది. ఆ క్షణంలో ఒక సాధారణ మనిషి నిజమైన హీరోగా మారాడు. ఇలా ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు.రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి ఆరోగ్యంగా ఉండండి అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలి. ఎవరు రక్తదానం చేయవచ్చు? 18--65 సంవత్సరాల వయస్సు గలవారు, కనీసం 50 కిలోల బరువు ఉండాలి, ఆరోగ్యంగా ఉండాలి, హిమోగ్లోబిన్ స్థాయి సరిపడాలి, ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. **రక్తదానం వల్ల ముఖ్యమైన ప్రయోజనాలు** :ప్రాణాలను రక్షించే మహాదానం.ఒక్క యూనిట్ రక్తంతో 3 మందికి వరకు సహాయం చేయవచ్చు.ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాల సమయంలో ప్రాణాధారంఉచిత ఆరోగ్య పరీక్ష (బీపీ, హిమోగ్లోబిన్, పల్స్)గుండె ఆరోగ్యానికి మేలు,శరీరంలో అధిక ఐరన్ తగ్గి హార్ట్ డిసీజ్ రిస్క్ తగ్గుతుంది. కొత్త రక్త కణాలు తయారై శరీరం తాజాగా ఉంటుంది. కొన్ని వ్యాధుల ప్రమాదం తగ్గే అవకాశం,మానసిక ఆనందం, గర్వం కలుగుతుంది. నేను ఒకరి ప్రాణాన్ని కాపాడాను అనే భావన ఎంతో గొప్పది అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు తెలిపారు. **50 సార్లకు పైగా రక్తదానం** :50 సార్లకు పైగా రక్తదానం చేసి డాక్టర్ ఓంప్రకాష్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆయనకు ఒక విశ్వాసం రక్తదానం అంటే ప్రాణదానం. మొదటిసారి రక్తదానం చేసినప్పుడు అది ఆయనకు సాధారణంగా అనిపించింది. కానీ ఒక రోజు, ఆయన ఇచ్చిన రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలు కాపాడబడ్డాయని తెలుసుకున్నప్పుడు, ఆయన జీవిత దృష్టికోణం పూర్తిగా మారిపోయింది. ఆ రోజు నుంచి ఆయన ఆగలేదు. ఒకసారి కాదు, రెండు సార్లు కాదు 50 సార్లకు పైగా రక్తదానం చేశారు. ప్రతి సారి ఆయన నేను ఒక కొత్త జీవితాన్ని కాపాడుతున్నాను అనే ఆనందంతో ముందుకు వస్తున్నానని తెలిపారు.

# జహీరాబాద్‌లో దారుణ హత్య

**కుటుంబ కలహాలే కారణం-భార్య, పిల్లలపై కేసు నమోదు**



**జహీరాబాద్, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):**పట్టణంలోని భారత్ నగర్‌లో (తమ్మడ్ వల్లి)కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం బోచన్పల్లి గ్రామానికి చెందిన తాజుద్దీన్ (60) ప్రస్తుతం జహీరాబాద్ భారత్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. కుటుంబంలో తరచూ జరుగుతున్న గొడవల నేపథ్యంలో, ఆయనను భార్య, పిల్లలు కలిసి కారంపొడి చల్లి హత్య చేసినట్లు స్థానికులు తెలిపారు. ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గల పూర్తి కారణాలను పోలీసులు విచారిస్తున్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**

**- 4 లేబర్ కోడ్స్ అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి**

**- సిఐటియు పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్**




**జహీరాబాద్, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):** బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని బ్లాక్ డే పిలుపులో భాగంగా జహీరాబాద్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. యూనియన్ పెట్టకుండా సమ్మె చేయకుండా వేతనాలు అడగకుండా కోడ్స్ తెచ్చా యన్నారు. ఈ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక సంఘాలు సమ్మె చేసిన కేంద్ర ప్రభుత్వం బరితెగించి 2025 నవంబర్ 21న అమలుకు నోటిఫికేషన్ ఇచ్చిందని ఈరోజు నుంచి అమలు చేస్తామని చెప్తుందని అమలు అయితే కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల సత్తా ఏంటో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి అనుకూలంగా ఉన్న కేరళ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయమని కేంద్ర ప్రభుత్వానికి పంపారని మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పంపదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు కోసం కార్మికులు పోరాటం చేస్తుంటే నిర్బంధాలు పెట్టి అరెస్టులు చేయడం సరైనది కాదని కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల సీఐటియూ యూనియన్ల ప్రధాన కార్యదర్శులు నరేష్, మహేశ్వర్, నారాయణ, నాయకులు కిరణ్, బాలరాజు, వంశీ, సురేష్, ఉమా మహేశ్వర్ రావు, శివరామరావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ మట్టి రవాణా**





**కొండాపూర్ ప్రజా జ్యోతి :** ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ గ్రామంలో అభివృద్ధి పేరుతో తెర్పోల్ గ్రామ సర్వే నెంబర్ 34 ప్రభుత్వ భూమిలో నుండి అనుమతులు లేకుండానే రాజకీయ నేతలు అభివృద్ధి పేరుతో ఉదయం నుంచి సాయంత్రం వరకు జెసిబి ట్రాక్టర్ల సహాయంతో వందల ట్రిప్పులు తరలించారు. ఇందిరమ్మ ఇళ్ల పునాదులకు 10 లేదా 20 ట్రిప్పులు అవసరం.ఉదయం నుంచి సాయంత్రం వరకు మట్టి ఎటు వెళుతుంది. **అక్రమ మట్టి రవాణాపై గ్రామ పాలన అధికారి మౌనం.** అనుమతుల్లేకుండానే గ్రామంలోకి మట్టి తరలిస్తున్నారని బుధవారం ఉదయం గ్రామ పాలన అధికారికి తెలిసిన పై అధికారులకు(రెవిన్యూ ) సమాచారం ఇవ్వకుండా ఓ రిపోర్టర్ ఫోటోలు తీసి పంపించడంతో అతనితో టైంపాస్ మాటలు మాట్లాడి కాసేపు వాహనాలు నిలిపివేశారు. రాత్రిపూట యధావిధిగా వాహనాలు నడుపుకొమ్మన్నట్లు విశ్వసనీయ సమాచారం. నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పాలన ఆఫీసర్ పై పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. **గ్రామ పాలన ఆఫీసర్ వివరణ** మట్టి గ్రామాల్లోకి తరలిస్తున్నాం అనేది నాకు ఉదయమే తెలుసు కానీ గ్రామాల్లోకి వెళ్తున్న మట్టిని ఆపాలని నాకు తెలియదు. పై అధికారుల దృష్టికి ఎందుకు తీసుకువెళ్లాలి. ఎవరికైనా అమ్ముకుంటున్నారా, అనీ హేళన చేసి రిపోర్టర్కు సమాధానం ఇచ్చాడు. కావున నిర్లక్ష్యం వహించిన గ్రామ పాలన ఆఫీసర్ పై మండల తాసిల్దార్ ఇకపై అక్రమాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**

# నూతన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే మాణిక్ రావు**




**జహీరాబాద్, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):** మేజిస్ట్రేట్ కోర్టు 'బార్ అసోసియేషన్' నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఠ వైస్ ప్రెసిడెంట్ బి గోపాల్, జనరల్ సెక్రటరీ గోపాల్, జాయింట్ సెక్రటరీ సోమశేఖర్,జగదీష్ బస్వరాజ్ లైబ్రరీ సెక్రటరీ, బుజ్జమ్మ లేడీ రెప్రజెంటేటివ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు నజియా ఫిర్దోస్, లావణ్య, తుల్జరం బుధవారం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ని, వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికైన ప్యానల్ సభ్యులందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువ ,పూల మాలలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, హొతి (బి) గ్రామ సర్పంచ్ మచ్చేందర్, అల్లిపూర్ కౌన్సిలర్ విజయ రాజు, నాయకులు కళ్లెం రవీందర్,హంజా, గులాబ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' లో భాగంగా పంచాయితీల్లో గ్రామసభలు

**-పర్యవేక్షణ కొరకు ప్రత్యేక అధికారులను నియమించిన కలెక్టర్**

**అందోలు, ఏప్రిల్01, (ప్రజా జ్యోతి):** 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అందోల్ మండల ఎంపీడీవో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సర్పంచ్ ల అధ్యక్షతన జరిగే ఈ గ్రామ సభల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపిడిఓ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందోలు మండల పరిధిలోని గ్రామాలలో గురువారం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరిగే గ్రామ సభలు రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభించి, ముఖ్యమంత్రి వీడియో సందేశం వినిపించాలన్నారు. వివిధ విభాగాల్లో సాధించిన లక్ష్యాలు, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ, ప్రజా ప్రతినిధుల సందేశాలు వంటి అంశాలతో 90 నిమిషాల నిడివి గల సమావేశం గ్రామ సర్పంచ్ ల అధ్యక్షతన తప్పక నిర్వహించాలని ఎంపిడిఓ కార్యాలయం ద్వారా వెలువరిచిన ప్రకటనలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, స్టేషన్ రికార్డులను పరిశీలించారు.**

**- ఇన్వెస్టిగేషన్‌లో వేగం పెంచి బాధితులకు సత్వర న్యాయం అందించాలి**

**- నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:ఏప్రిల్ 1:** సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. స్టేషన్ రికార్డులు జనరల్ డైరీ, హిస్టరీ షీట్లు, పిటిషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేస్తూ.. అన్ని రికార్డులు తాజా సమాచారంతో అప్డేట్‌గా ఉంచాలని అన్నారు. పెండింగ్ మరియు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఎస్.హెచ్. ఓ కు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "అరైవ్ అలైవ్" వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రోడ్డు నిర్మాణంలో లోపాలను, అధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలనౌ గుర్తించి, ఎన్ హెచ్ఎఐతో చర్చించి, మరమత్తులు చేయించాలని అన్నారు. తరచూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, నాకాబంది వంటి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్దతతో నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తిగత సమస్యలేమైనా ఉన్నట్లయితే సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# మల్కాపూర్ ప్రధాన హరహదారి పక్కన చెత్తకుప్పలు

## దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు, వాహనదారులు



**కొండాపూర్ ప్రజా జ్యోతి :** మండలంలోని మల్కాపూర్ మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు పడకేసినట్లు కనిపిస్తున్నాయి. పరిస్థితులు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. మల్కాపూర్ చింతల్ నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా చెత్తకుప్పలు పేరుకుపోయి. గ్రామంలోకి అడుగుపెట్టే ప్రతి ఒక్కరికీ చెత్త కుప్పల దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రణాళికలేని అభివృద్ధి కనిపించని డ్రైనేజీముందస్తు ప్రణాళికలు లేకుండా గృహ నిర్మాణాలు సాగడం వల్ల గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థనే లేకుండా పోయింది. దీంతో మురికినీరు రోడ్లపైనే నిలిచిపోతూ ప్రజలకు నిత్య సమస్యగా మారింది. దుర్వాసనతో పాటు దోమల బెడద చెత్తతో కలిసిన మురికినీరు దుర్వాసన వ్యాప్తి చేస్తోంది. దోమల పెరుగుదల తో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు పెరిగిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలు పెరిగినా మౌలిక వసతులు కరవు.గ్రామ జనాభా పెరిగి కొత్త కాలనీలు ఏర్పడుతున్నా డ్రైనేజీ లేదుచెత్త సేకరణ సక్రమం కాదు రోడ్లు సరిగా లేవుఅని గ్రామస్థులు వాపోతున్నారు. రోడ్డు పక్కన వేసిన చెత్త తీయకపోవడంతో దుర్వాసనతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో రాకపోకలే నిలిచిపోతున్నాయి.ప్రతి రోజుచెత్త సేకరణ చేసి రోగాల బారిన పడకుండా చూడాలని గ్రామస్తులు, కాలనీల వాసులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఏడేళ్ల పాఠశాల ప్రయాణం.. వెలకట్టలేని స్నేహాలు

## సమతా స్కూల్‌లో 7 తరగతుల విద్యార్థులకు వీడ్కోలు వేడుక




**కొండాపూర్ ప్రజా జ్యోతి :** సమతా స్కూల్‌లో 7 తరగతుల విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు చిన్న తరగతుల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.కార్యక్రమం స్వాగత ప్రసంగంతో ప్రారంభమై, విద్యార్థులచే పాటలు, నృత్యాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించబడాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందభరిత వాతావరణాన్ని సృష్టించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, ప్రతిభలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. 7 తరగతుల విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకుంటూ, ఉపాధ్యాయులకు మరియు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపికలుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమం చివర్లో విందు మరియు గ్రూప్ ఫోటోలతో ముగిసింది.ఈ వీడ్కోలు వేడుక విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఉన్న బలమైన బంధాన్ని ప్రతిబింబిస్తూ, అందరికీ మరపురాని అనుభూతిని అందించింది.

# గురుకుల ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## ఏప్రిల్ 15 చివరి తేదీ హోతి-(కె) కళాశాల ప్రిన్సిపాల్ ఎ. సురేఖ



**జహీరాబాద్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల సంస్థ (౧+=జీజ) ఆధ్వర్యంలో నడుస్తున్న రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 2026 -27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు హోతి - (కె) పిఎం శ్రీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎ సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి (మార్చి 2026) పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఎంపీసీ,బైపీసీ, మరియు ఎంఈసీ గ్రూపుల్లో ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలు కల్పిస్తారు. వచ్చేనెల మే 3, 2026న నిర్వహించే 'టిజిఆర్జెసి సెట్ -2026' ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రూ. 200/- దరఖాస్తు రుసుము చెల్లించి్త్రతీయఎ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 15 2026 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.అర్హులైన గ్రామీణ మరియు పట్టణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీపంలోని గురుకుల పాఠశాల లేదా కళాశాలను సంప్రదించాలని ఆమె సూచించారు.

# హైదరాబాద్ కాటేదాన్‌లో వ్యక్తి అదృశ్యం



**జహీరాబాద్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):** కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా కోలార్ గ్రామానికి చెందిన కైలాష్ (42) అనే వ్యక్తి అదృశ్య మయ్యాడు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ కాటేదాన్‌లో కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వచ్చిన ఆయన, టీ తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరలేదు. ఇప్పటివరకు ఆయన గురించి ఎలాంటి సమాచారం లభించలేదు. ఎక్కడైనా కనిపించినట్లయితే 8310450390, 9110628838 నంబర్లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# అక్షర విజేత..రికార్డుల రారాజు:

## -డా.పెద్దగొల్ల నారాయణకు మరో ప్రపంచ రికార్డు




**జహీరాబాద్, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గపు గర్వకారణం, ఝరాసంగం మండలం సంగం (కె) గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత డా. పెద్దగొల్ల నారాయణ అక్షర ప్రయాణంలో మరో అంతర్జాతీయ మైలురాయి నమోదైంది. సాహితీ జగత్తులో తనదైన ముద్ర వేస్తూ, ఆయన తాజాగా మరొక ప్రపంచ రికార్డును కైవసం చేసుకున్నారు. ప్రపంచ వేదికపై తెలంగాణ ఖ్యాతి. గత మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక సాహిత్య రికార్డు పోటీల్లో తెలంగాణ నుండి ముగ్గురు కవులు ప్రాతినిధ్యం వహించగా, అందులో డా.పెద్దగొల్ల నారాయణ అగ్ర గామిగా నిలిచారు. తెలుగు సాహిత్యంలో 193 వివిధ అంశాలపై ఆయన రాసిన వైవిధ్యభరితమైన కవితలకు గాను ఈ "ప్రపంచ బుక్ రికార్డ్" వరించింది. ఈ విజయంతో ఆయన అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాషా పటాన్ని సగర్వంగా ఆవిష్కరించారు. రికార్డుల పరంపర :డా.పెద్దగొల్ల నారాయణ సాధించిన విజయాలు సామాన్యమైనవి కావు. ఆయన ఖాతాలో ఉన్న అపురూప ఘనతలు ఇవేప్రపంచ రికార్డులు ఇదివరకే 8 ప్రపంచ రికార్డులు సాధించగా, తాజా రికార్డుతో కలిపి సంఖ్య మరింత పెరిగింది. జాతీయ అవార్డులు భారతీయ సాహిత్య రంగంలో 11 జాతీయ పురస్కారాలు. ప్రాంతీయ గౌరవాలు వివిధ ప్రాంతాల్లో జరిగిన కవి సమ్మేళనాల్లో 194 అవార్డులు.ప్రశంసా పత్రాలు 55 వివిధ సంస్థలు మరియు ప్రతిష్టాత్మక విశ్వవిద్యా లయాల నుండి గుర్తింపు. ఉన్నత విద్య సాహిత్య సేవలకు గాను 2 గౌరవ డాక్టరేట్లు.క్రమశిక్షణ ఎన్‌సిసి (చీజజ) లో గోల్డ్ మెడల్ సాధించిన ప్రతిభావంతుడు. స్ఫూర్తిదాయక ప్రయాణం దిగ్వాల్ నుండి ప్రపంచ వేదిక వరకు తన విజయానికి గల కారణాలను వివరిస్తూ డా.నారాయణ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్నతనం నుండే సాహిత్యంపై ఉన్న మక్కువ తనను ఈ స్థాయికి చేర్చిందని ఆయన తెలిపారు. "నేను దిగ్వాల్ జిల్లా పరిషత్తు పాఠశాలలో చదువుతున్నప్పుడు, సిద్దిపేట ప్రాంతానికి చెందిన గోపాల్ రెడ్డి గారు నాలోని కవిని గుర్తించారు. నేను రాసిన కవితలను సరిచేస్తూ, నన్ను నిరంతరం ప్రోత్సహించేవారు. వారి సహకారమే నన్ను నేడు డాక్టరేట్ స్థాయికి, ప్రపంచ రికార్డుల వరకు నడిపించింది" అని ఆయన గుర్తుచేసుకున్నారు. తనను ఆదరిస్తున్న అభిమానులకు, సాహితీ ప్రియులకు ధన్యవాదాలు తెలుపుతూ.. ఈ ప్రపంచ రికార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# పేదల సంక్షేమం కోసమే సీఎం రిలీఫ్ ఫండ్


## -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన సందర్భంగా ఎంఎల్సీ అంజిరెడ్డి

**అందోలు, ఎప్రిల్01, (ప్రజాజ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల సంక్షేమం కోసమే ఏర్పాటు చేయబడిందని గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఎంఎల్సీ అంజిరెడ్డి కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వెండికోల్ గ్రామానికి చెందిని బేగరి అడివయ్య కు చెక్ ను అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నిధి కేవలం పేదల సంక్షేమం కోసమే ఏర్పాటు చేయబడిందని అన్నారు. అర్హులైన నిరుపేదలు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సహకారాన్ని పొందాలని సూచించారు. ఈ సందర్భంగా చౌటకూర్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు ప్,వీణ్ ముదిరాజ్ ఎంఎల్సీ అంజిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయుకులు దేష్పాండే, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహా రెడ్డి, చౌటకూర్ బీజేపీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బీజేవైఎం నాయకులు శివ కుమార్ లు పాల్గొన్నారు.



# ఎపి సిఎంని కలిసిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 01 :**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి బుధవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పూల బొకే అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ లో ఇరువురు కలిసి ప్రయాణించిన తీరును గుర్తు చేసుకున్నారు. మదన్ రెడ్డి ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని సి ఎం చంద్రబాబు సూచించినట్లు పేర్కొన్నారు. విజయవాడ కనక దుర్గ దర్శనానికి వెళ్లిన తను మర్యాద పూర్వకంగానే సి ఎం చంద్రబాబు నాయుడు ని కలిసినట్టు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి




తెలిపారు.అయన వెంట సందీప్ రెడ్డి, విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లి కానుకగా ఆర్థిక సాయం అందజేత

**- హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**

**జహీరాబాద్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):**
మండల పరిధిలోని హుగ్గేల్లీ గ్రామంలో సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి గారు మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు బుధవారం (శ్రీమతి పుట్టి.సిద్దమ్మ–కీ.శే.కిష్టన్న) కూతురు పుట్టి.తులసి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లికానుకగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్



అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి, రాములు,వెంకట్ రెడ్డి, పాండురంగా రెడ్డి, నరేష్, సిద్దారెడ్డి, నిఖిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారుల ఆందోళన... రాయికోడ్‌లో రోడ్డుపై ధర్నా

**రాయికోడ్ ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి ) :**
మండలంలో గ్యాస్ సరఫరా సక్రమంగా చేస్తలేరని వినియోగదారులు బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ముందు ఉదయం రోడ్డుపై ధర్నా నిర్వహించారు.వినియోగదారులు మాట్లాడుతూ.. గ్యాస్ బుకింగ్ చేయడానికి ప్రయత్నించినా సరిగా అవ్వడం లేదని, బుకింగ్ చేసిన సిలిండర్లు కూడా సమయానికి డెలివరీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో కొంతమంది మధ్యవర్తులు గ్యాస్ సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు.దీంతో గ్యాస్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.సమస్యను తక్షణమే పరిష్కరించి, సకాలంలో గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్




చేశారు.ధర్నా కారణంగా కొంతసేపు రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసుల జోక్యంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్లియర్ చేశారు.

# గురువారం గ్రామ, వార్డు సభలు.. తెలంగాణ ప్రభుత్వ సూచనలు




**కల్హేర్. 1. ఏప్రిల్. ప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జిల్లా లోని మండల కేంద్రంలోని మరియు గ్రామానికి చెందిన సర్పంచులు ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కొన్ని సూచనలను పాటించాలని. 1) ఉ.10గంటలకు రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' ఆలపించి, సభను ప్రారంభించాలి.
2) గ్రామసభలో సర్పంచ్తోపాటు పాలకవర్గం, వార్డు సభలో మున్సిపల్ ఛైర్మన్తోపాటు పాలకవర్గం, అధికారులు, ప్రజలు హాజరుకావాలి. 3) సీ.ఎం. సందేశాన్ని చదివి వినిపించాలి. 4) ప్రభుత్వ విజయాలు, 6గ్యారంటీలపై అవగాహన కల్పించి, పథకాలకు అర్హులను గుర్తించాలి. 5) ప్రజాసమస్యల కోసం ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేయాలి.. పరిష్కారాలపై కార్యాచరణ రూపొందించాలి. ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని తెలిపారు.

# చదువుతోపాటు నైపుణ్యాలు అవసరం

**-ఇన్ఫోసిస్ సెంటర్ హెడ్ సురేష్ నర్రా.!**






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ హెడ్ సురేష్ నర్రా సూచించారు. నర్సాపూర్ సమీపంలోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 29వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సురేష్ నర్రా, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్‌తో కలిసి విద్యార్థులు రూపొందించిన 'తృష్ణ' ప్రాజెక్ట్ ఎక్స్‌పో, 'లేఖిని' ప్రదర్శనలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ.. చైర్మన్ కె.వి. విష్ణు రాజు వల్లే విద్యార్థులు వంద శాతం ప్లేస్‌మెంట్స్ సాధించి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. డాక్టరేట్ సాధించిన అధ్యాపకులను అతిథులు ప్రత్యేకంగా సన్మానించారు. విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజర్ బి. బాపి రాజు, ఏఓ టి.ఎల్.ఎన్. సురేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రం తెచ్చిన నూతన లేబర్ కోట్స్ రద్దు చేయాలని క్రౌన్ బీరు పరిశ్రమ ముందు నిరసన

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మికులు నిరసన కార్యక్రమం బుధవారం మల్లేపల్లి క్రౌన్ బీరు పరిశ్రమ లో ఏప్రిల్ ఒకటి ను బ్లాక్ డే గురించి కార్మికులు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనూతనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మికుల కు శాపంగా మారాయని కార్మికులకు పూర్తి అన్యాయం జరుగుతుంది కావున పాత లేబర్ కోడ్స్ కొనసాగించాలి అని కార్మికుల యొక్క ఆవేదన నూతన చట్టాల వల్ల కార్మికుల ప్రాణాలకు ఉరితాల్లే కావున పాత లేబర్ కోర్స్ 29 చట్టాలను కంటిన్యూ కొనసాగించాలని క్రౌన్ బీరు పరిశ్రమలో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాగారెడ్డి,జనరల్ సెక్రెటరీ పరమేష్,వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎర్రోళ్ల రవి,బి.రమేష్, లక్ష్మణ్,నాయిని,రమేష్,కాంట్రాక్ట్ జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి,అమృతమ్మ నీరజ ప్రభావతి పుష్పమ్మ ట్రెజరర్ శ్రీధర్ శివయ్య గడ్డం సురేందర్ పట్నం సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో రామ్మోహన్ గౌడ్‌కు స్థానం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు**



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 01:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియామకం పొందిన సందర్భంగా తూప్రాన్‌కు చెందిన వర్గంటి రామ్మోహన్ గౌడ్ బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి మరింత కట్టుబడి పనిచేస్తానని రామ్మోహన్ గౌడ్ తెలిపారు.

## గ్రామ సభలు విజయవంతం చేయాలి

**జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం గౌడ్**

**చిలప్ చెడ్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 01 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాలలో గ్రామసభలను విజయవంతం చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని ,అన్ని గ్రామాలలో ప్రజలు గ్రామసభ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రశాంత్, తహసిల్దార్ సహదేవ్, ఎంపీఓ తిరుపతి, ఏపీఎం గౌరీ శంకర్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట

**మన ఇసుక వాహనం ను సద్వినియోగం చేసుకోవాలి**

**తహసీల్దార్ శ్రీనివాస్ చారి**

**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 01 :** ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి మన ఇసుక వాహనం యాప్ ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. బుధవారం నాడు కొల్చారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ చారి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇంద్రిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అలాగే ప్రభుత్వ సివిల్ వర్క్స్ చేసే వారు అర్హులని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఒక ట్రాక్టర్ ఇసుక కు 612/- రూపాయలు, అలాగే ప్రభుత్వ సివిల్ వర్క్స్ చేసే వారికి ఒక ట్రాక్టర్ ఇసుక 1173/- రూపాయలు సిటిజన్ అప్ ద్వారా ఆన్లైన్ లో డబ్బులు చెల్లించాలని అన్నారు. ఇసుక అనుమతి కాపీలను,అలాగే ట్రాక్టర్ వివరాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని, కార్యదర్శి పూర్తి వివరాలను పరిశీలించి తహసీల్దార్ కు సిఫారసు చేయడం జరుగుతుందని, తహసీల్దార్ పూర్తి వివరాలను పరిశీలించి ఇసుక అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్టవే యాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం ఈ మన ఇసుక వాహనం యాప్ ప్రవేశపెట్టిదని అన్నారు. రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ చారి హెచ్చరించారు.




# 'మీ సేవ' ఛార్జీల పెంపు10 ఏళ్ల మీసేవ నిర్వాహకుల కల నెరవేరిన వేళ

**-రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న మీసేవ నిర్వాహకులు**

**-ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు**

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 01:** టీజీ : 'మీ సేవ' కేంద్రాల ద్వారా అందించే వివిధ ధ్రువపత్రాలు, ఇతర సేవలకు ప్రభుత్వం ఛార్జీలు పెంచిందని . నేటి నుంచే అవి అమల్లోకి వచ్చాయని 10 సంవత్సరాల మీసేవ నిర్వాహకుల కల నెరవేరిన వేళ అని. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి మీసేవ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మీసేవ చార్జీల పెంపుపై అదనపు కలెక్టర్ నగేష్ బుధవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీసేవ నిర్వాహ కుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని ధరల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. మీసేవ నిర్వాహకులకు ఊరట కలిగించే విషయంగా అభివర్ణించారు. ఇప్పటివరకు రూ. 35గా ఉన్న కనీస ఛార్జీని రూ. 62కి పెంచడం జరిగిందని, ఏ కేటగిరీ సేవలకు రూ. 62 చొప్పున, బి కేటగిరీ సర్వీసులకు రూ. 80 చొప్పున రుసుమును నిర్ణయించింద న్నారు. బి - కేటగిరీలో కమ్యూనిటీ, ఇన్కమ్, రెసిడెన్స్, రేషన్ కార్డు, ఓబీసీ , ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ తదితర సేవలున్నాయి. 03 తారీకు మెయింటినెన్స్ డే లో భాగంగా మీసేవ కేంద్రాలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేయవని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా మీసేవ కార్యకలాపాలు నిర్వహించబడతాయని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## జింక ను తరిమి కుక్కలు,

**గాయపడిన జింక**

**చికిత్స చేయకుండా ఫారెస్ట్ లోకి వదిలిన సిబ్బంది.**

**అల్లాదుర్గం ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) :** అల్లాదుర్గం.. వీధి కుక్కల దాడిలో జింక గాయపడిన సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వెంకటరావుపేట శివారులో సంచరిస్తున్న జింకను వీధి కుక్కలు ఓ కిలోమీటర్ వరకు తరుముకుంట్టు రావడంతో స్థానికులు గమనించి వీధి కుక్కల బారి నుండి జింకను రక్షించారు. ఈ సందర్భంగా జింకను రక్షిస్తున్న క్రమంలో వీధి కుక్కలు జింకపై దాడి చేశాయి. దీంతో జింక స్వల్పంగా గాయపడడంతో స్థానికులు అటవీశాఖఅధికారులకు సమాచారం అందించారు. శాఖ సిబ్బంది గ్రామానికి చేరుకొని జింకకు చికిత్స చేయకుండానే అడవిలోకి వదిలినట్టు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి పై పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## గొల్ల కుంట తాండ పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు

**అల్లాదుర్గం ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. మండల పరిధిలోని గొల్ల కుంట తండా పంచాయతీ కార్యదర్శి పై బుధవారం ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖరు కు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విస్లావత్ గోపాల్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 30వ తేదీన గ్రామపంచాయతీ ముందు గ్రామసభ పెట్టారని, గ్రామంలో చాటింపు చేయకుండా, దండోరా వేయకుండా ఎవరికి సమాచారం లేకుండా గ్రామ సభ నిర్వహించారని ఆరోపించారు. అలాగే ఇష్టానుసారంగా కార్యదర్శి వ్యవహరిస్తున్నారని అధికారులు విచారించి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరారు. గొల్ల కుంట తండా పంచాయతీ నుండి కార్యదర్శి నీ తొలగించాలని వేరే కార్యదర్శిని తాండకు నియమించాలని కోరారు.

లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## హనుమత్ జయంతి సందర్భంగా నేడు శ్రీ గురు పీఠంలో విశేష పూజలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 01:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారు ప్రాంతంలోని శ్రీ గురు పీఠంలో గురువారం చైత్ర శుద్ధ పౌర్ణిమ,హనుమత్ జయంతి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడనున్నాయి,ఈ సందర్భంగా శ్రీ గురు పీఠంలోని దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం,పంచవటి,అలాగే శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో యథావిధిగా ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఉదయం 6:30 గంటలకు కాకడ ఆరతి నిర్వహించబడగా,7:00 గంటలకు సాయిబాబాకు అభిషేకం,అలంకరణ,ఉత్సవ విగ్రహానికి అభిషేకం,అష్టోత్తర నామార్చన,ఆరతి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇదే సమయంలో దత్తాత్రేయ స్వామి దేవాలయంలోకూడాఉత్సవవిగ్రహానికిఅభిషేకం,శతనామార్చనని ర్వహించబడుతుంది. మధ్యాహ్నం 12:30 గంటలకు సాయిబాబా మధ్యాహ్న ఆరతి జరుగుతుంది. అనంతరం అరగంట పాటు సాయి దేవాలయంలో సత్సంగ్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తదుపరి,జీడిమెట్లకు చెందిన శ్రీ జిల్లా దయానంద్, శ్రీమంతి స్వరూప దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు అని గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జి శివకుమార్ గౌడ్ తెలిపారు,ఈ సందర్భంగా భక్తులందరూ ఆయా పూజా సమయాలకు అ న ం గ ం ణ ం గా దేవాలయానికి విచ్చేసి దత్త గురువుల ఆశీస్సులు పొందాలని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు కోరారు. ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి రమాదేవి,జి సూర్య కుమార్ గౌడ్,సిజి శ్రీనివాస్ గౌడ్, వై రమణ గౌడ్,మహేష్ గుప్తా,శ్రీ శాస్త్రుల వామన శర్మ,మారేళ్ల మోహన్ రావు,నోముల హనుమంతు,రాజ్యం బిక్షపతి తదితరులు పాల్గొంటారని,ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు.

# అల్లాదుర్గం నూతన నియోజకవర్గ ఏర్పాటుకు సహకరించాలని హోం శాఖ సహాయ మంత్రికి వినతి పత్రం

**అల్లాదుర్గం ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం. కేంద్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న నియోజకవర్గల పెంపు లో భాగంగా అల్లాదుర్గం మండల కేంద్రంగా నూతన నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ న్యూఢిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సంఘం అధ్యక్షులు కంచరి బ్రహ్మం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం మండల చుట్టుపక్కల ప్రాంతాల మండలాలకు సమాన దూరంలో ఉండి, పరిపాలనపరంగా అణువుగా ఉండడమే కాకుండా, సబ్ డివిజన్ కేంద్రంగా కొనసాగుతుందని అన్నారు. సివిల్ కోర్ట్, పంచాయతీరాజ్, ఐసిడిఎస్, సీఐ, నీటిపారుదల సబ్ డివిజన్ కార్యాలయాలు ఇక్కడ కొనసాగుతున్నాయని, 161 జాతీయ రహదారి ప్రక్కన ఉండడంవల్ల వేగంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని పేర్కొన్నారు, అల్లాదుర్గం నియోజకవర్గ కేంద్రంగా టేక్మాల్, రేగోడు, పెద్ద శంకరంపేట మండలాలను కలుపుకొని అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం చేసేలా కృషి చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బసవరాజ్ పటేల్ తదితరులున్నారు.

# గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 01 :**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. ఏప్రిల్ 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ పై బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీ ద్వారా సూచనలు ఇచ్చారు. గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అదేవి ధంగా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రెండున్నర సంవత్సరాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని, అదేవిధంగా కొత్తగా మరికొన్ని పతాకాలు చేపట్టబోతుంది. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వార ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు, మున్సిపాలిటీలో ఈమేరకు అభివృద్ధి పనులు జరిగాయి, ఖర్చు చేసిన నిధులు తదితర విషయాలను గ్రామ సభ సందర్భంగా ప్రజలకు వివరించాలని సూచించారు. కొత్త పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలతో కూడిన కరదీపికలు తయారు చేయించి గ్రామ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల పేర్లు సైతం చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా అర్జీలు ఇచ్చేవారు ఉంటే వాళ్లనుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభకు అత్యధికంగా ప్రజలు వచ్చే విధంగా చూడాలని, గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టెంట్, షామియానా, మంచినీరు, ముఖ్యమంత్రి సందేశం చూసేందుకు టి.వి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. సభ ఉదయం 10 గంటలకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, సభ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మినిట్ టు మినిట్ కార్యక్రమాలను వివరించారు. ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# జనగణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్1:**
పకడ్బందీగా జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తాహసిల్దార్ కు ఆదేశించారు.బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణన కు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను సిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పటిష్టంగా జనగణన బ్లాకుల రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు .



సిఎంఎంఎస్ పోర్టల్ నిర్వహణ చేసే ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేసేందుకుతగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తులసిరామ్ ,ఎంపీడీవో రియజుద్దీన్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సహకారమే గ్రోస్ లక్ష్యం

**40 కుటుంబాలకు సరుకులు పంపిణి**

**వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్**



**మెదక్( ప్రజాజ్యోతి ) జనవరి 18:**
నిస్వార్థంగా సేవ చేస్తూ నిరుపేదలను ఆదుకొని తోచిన సహాయం అందించడంలోనే సంతృప్తి లభిస్తుందని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సి ఎస్ ఐ చర్చ్ దేవాలయ ప్రాంగణంలో మెదక్ పట్టణంలోని గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జాయ్ ముర్రే ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీకి ఏర్పాటు చేయగా వైస్ చైర్మన్ నరేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే నిరుపేదలకు గ్రోస్ సంస్థ తన సహాయ సహకారాలు ఎల్లపుడు అందించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో 19 వార్డు కౌన్సిలర్ గంట సంపత్,కోఆర్డినేటర్ శ్రీమతి బహుమతి, సంస్థ ప్రతినిధి జాయ్ ముర్రే, చెర్రీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి లో ఘనంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్1:**
కౌడిపల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగుల భూమయ్య ,సర్పంచ్ కృష్ణ గౌడ్ టీం సభ్యులు మండల కేంద్రమైన కౌడిపల్లి లో బుధవారం ఘనంగా నిర్వహించారు ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కృష్ణ గౌడ్ టీం సభ్యులు మాట్లాడుతూ సర్పంచ్ కృష్ణ గౌడ్ సర్పంచిగా గెలుపొందిన అన్నది కాలంలోనే కౌడిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నాడని రాబోయే రోజుల్లో కౌడిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేస్తూ ప్రజల మన్నలను పొందుతూ ఉన్నత స్థానాలకు చేరాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ వార్డు సభ్యులు లక్ష్మి శరత్ కుమార్ ,మురళి నాయక్, యువనేత చంద్రం మనోహర్ గౌడ్ ,కిషోర్ గౌడ్, నాయకులు పుండరీకం గౌడ్, వెంకటేశం గౌడ్, కృష్ణ గౌడ్ టీం సభ్యులు బచ్చలి నాగరాజు, ,మల్లేష్ ,తిరుమలేష్ , రమేష్, అశోక్ నాయి , సురేష్ ,శివమణి,అనిల్, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.